పెద్దలకు మాత్రమే

## సెంటర్ సెన్సేషన్

పోటీలో ఫిఫ్త్ సెన్సేషన్ బహుమతి పొందిన కథ

## మహమ్మద్ రఫీ

# క్షమయా ధరిత్రీ...

ఓ అమ్మా! నాన్నా!

నేను ఇంట్లోంచి వెళ్లిపోతున్నాను.

ఉరుముని పిడుగులాంటి ఈ ఉత్తరం చూసి మీరు బహుశా ఏం చేయాలో తోచక నిలబడిపోతారేమో? కానీ ఈ ఉత్తరం పూర్తిగా చదవండి. చదివాక నేను చేసిన పనికి మీకు కోపమొస్తే మీ నోటికొచ్చినట్లు నన్ను తిట్టి సంతృప్తి పడండి. మీ గుండె గదుల్లోని సుతిమెత్తని అరల్లో ఎక్కడైనా కలుక్కుమని అనిపిస్తే మాత్రం ఉబికివచ్చే కన్నీటి చుక్కని ఆత్మస్థయిర్యం పేరుతో అణచేయకుండా బైటికి జారనీయండి.

అమ్మా! నాలుగురోజుల క్రితం నేను ఆ రాక్షసుడి ఇంటినుంచి— మీ భాషలో చెప్పాలంటే నా భర్త ఇంటినుంచి— ఒక్కదాన్నే వచ్చినప్పటి నుంచి నన్ను, నా కదలికల్ని నువ్వు అనుమానంగానే చూస్తూ వున్నావు. నాకు తెలుసు. ఇంకెంతో కాలం దాచటం కష్టం అనిపించింది. అందుకే అంతా నీతో చెప్పేశాను. ఆ నీచుడితో నా జీవితాన్ని పంచుకోవడంలో ఇంకొక్క రోజు కూడా రాజీ పడలేనని, అందుకే పూర్తిగా తెగతెంపులు చేసుకుని వచ్చేశానని నీతో చెప్పుకున్నపుడు గుండెలమీది బరువేదో దించేసుకున్నట్లు తేలిగ్గా అనిపించింది.

కానీ—

అమ్మా!

నువ్విచ్చిన సమాధానం నన్ను ఆశ్చర్యపోయేలా చేసింది. కడుపు చించుకుంటే కాళ్లమీద పడుతుందన్నావు. ఇలాంటివి అన్ని సంసారాల్లోనూ ఉంటాయన్నావు. భార్యని భర్త తన ఇష్టానికి తగినట్లు ఉండమనడంలో తప్పు లేదన్నావు.

నువ్వు చెప్పింది నిజమేనమ్మా. కానీ ఒక బజారు వేశ్యకూడా చేసేందుకు సిగ్గుపడే చేష్టల్ని పడకగదిలో తన భార్యచేత చేయించాలని చూసేంత వికృతమైన మదపిచ్చి (క్షమించమ్మా! ఈమాట వాడినందుకు) ఉన్న ఆ మగమృగం ప్రవర్తనకు 'భర్త కోరికకు అనుగుణంగా భార్య నడుచుకోవడం' అనే అతి సరళమైన ఈ మాటను వర్తింపచేసుకుని నన్ను సర్దుకుపొమ్మని ఎలా అనగలిగావమ్మా?

మగమృగం అన్నానుకదూ వాణ్ని? నిజానికి వాణ్ని మృగం అనిపిలిస్తే మృగాలే సిగ్గుపడతాయమ్మా! అవును. వాటికీ శృంగారానికి ఓ పద్ధతి వుంది. కానీ మనిషి? వాడికి అలాంటిది ఏమీ లేదు. వాడెలా సరదా పడితే అదే శృంగారమవుతుందా అమ్మా!

వాడికి ఒళ్లు కొవ్వెక్కినప్పుడల్లా బ్లూ ఫిల్ములు చూపిస్తాడు. వాటిలో పొట్టకూటి కోసం దగాపడ్డ ఆడపిల్లలు విస్తుపోయేంతగా ఎంతటి వికృత శృంగారాన్నయినా ముఖానికి నవ్వు అతికించుకుని చేసేస్తుంటారు. అవన్నీ నేను ఎలా చెయ్యగలనమ్మా? నేను బజారువేశ్యను కానమ్మా! కనీసం వాడి ఉంపుడుగత్తెను కూడా. అయివుంటే వాడు ఆడించినట్లు ఆడేదాన్నేమో? కానీ నేను అగ్నిసాక్షిగా వాడిచేత తాళి కట్టించుకున్న భార్యనమ్మా! అందుకే ఈ వికారాలన్నింటికీ తలఒగ్గి నా పెదవి దాటనీయకుండా ఇన్నాళ్లూ గుట్టుగా దాచుకున్న అభిమానం గల ఇల్లాలినమ్మా నేను.

అందరు ఆడపిల్లలలాగే పెళ్లి కాకముందు నేనూ ఎన్నో కలలు కన్నాను. అయితే తెల్లటి మేలుజాతి గుర్రంమీద స్వారీచేస్తూ అతిలోక సుందరుడయిన ఏ రాజకుమారుడో నాకోసం రావాలని మాత్రం నేను అనుకోలేదు.

ప్రేమమూర్తి అయిన భర్త దొరికితే చాలనుకున్నాను. నా మనసును అర్థం చేసుకోగలిగితే అదే పదివేలనుకున్నాను. కానీ నా ఆశలన్నీ తల్లక్రిందులైపోయాయి. నావనీటపై తేలుతూ వెళ్తే నీటిబుడగ చిట్లినట్లు నా కలలు చిట్లిపోయాయి.

మొదటి రాత్రి గుమ్మం దగ్గర సిగ్గుతో నిలబడిపోయిన నన్ను అతనేమని పిలిచాడో తెలుసా అమ్మా?

"ఏమిటే నిలబడిపోయావ్? రా" అని.

నన్ను నా భర్త 'ఏమే' అన్న పిలుపుతో సంబోధించడం నాకు అశనిపాతంలా తగిలిందమ్మా. అప్పుడే చిగురేసిన లేతమొక్కని కరకు గొడ్డలితో రాక్షసంగా నరికేసినంతగా విలవిలలాడిపోయాను నేను. నా ఆశల సౌధానికి మొదటి పునాదిరాయి అప్పుడే కదిలి పోయింది. కానీ నోరుమెదిపి అలా అనవద్దని అడగలేకపోయాను. ఎందుకో తెలుసా? అలా పిలవకూడదనే సున్నితమైన విషయమే తెలీనివాడికి ఆ పిలుపు నాకు కలిగించే బాధ ఎలాంటిదో ఎలా అర్థమవుతుంది?

ఆరోజు అలా నోరు నొక్కేసుకున్న నా అంతరంగాన్ని మరెప్పుడూ మాట్లాడనిచ్చే అవకాశం ఇవ్వలేదు నేను ఈనాటిదాకా. అన్నింటినీ మూగగానే భరించాను.

నా భర్త నన్ను తన అల్లరి చేష్టలతో మురిపిస్తాడని, సరస శృంగారంలో ముంచితేల్చి నన్ను అలరిస్తాడని అనుకున్న నేను పడకగదిలో అతని ప్రవర్తన చూసి భయవిహ్వలతతో వణికిపోయాను. పళ్ల బిగువున ఆ బాధను భరించి ఏడుపు పైకి రాకుండా ఆపుకున్నాను.

ఏ ఆపిల్ పళ్లనో కొరికినట్లు నా బుగ్గల్ని, భుజాల్ని, రొమ్ముల్ని — ఒకచోట అని లేకుండా ఎక్కడపడితే అక్కడ కసిగా కొరికేసి ఒళ్లంతా పళ్లగాట్లతో నింపాడు వాడు. మెత్తటి నా పెదవుల్ని నారింజ తొనల్లాగానో, చెరుకు ముక్కల్లాగానో పళ్లతో కసకస నమిలేశాడు. స్త్రీత్వానికి నిండైన రూపంలా కనిపించే నా వక్షోజాల్ని రెండు చేతుల్తో పట్టుకుని కసిగా చపాతీల పిండిని పిసికినట్లుగా పిసికి పారేస్తే ఎంతగా విలవిలలాడి పోయానో తలుచుకుంటే ఇప్పుడు — ఈరోజున కూడా కళ్లలోకి నీళ్లు ఉబికి వస్తున్నాయి.

నేనూ ఒక ప్రాణినని గుర్తించలేని ఆ మగాడు తన మొరటు శరీరంతో నన్ను మంచానికి నొక్కిపెట్టి తన ఒంట్లోని కోరికను, వేడిని చల్లార్చుకోవడానికి చేసే ఆ క్షుద్ర శృంగారాన్ని చూస్తూ ఆ గది నాలుగు గోడలూ, ఆ పట్టెమంచమూ విస్తుపోయేంతగా చూస్తూ నిలబడిపోయి నామీద జాలి కురిపిస్తున్నట్లు అప్పుడప్పుడు భ్రాంతి కలిగేది నాకు.

ఆ రాక్షసరతికి తాళలేక నేను కన్నీళ్లు పెట్టుకుని ఏడవటమో, రెండు చేతులూ జోడించి నన్ను వదిలెయ్యమని ప్రాధేయ పడడమో చేస్తే అప్పుడు వాడి కళ్లలో పైశాచికమైన ఆనందం మెరిసేది.

పెళ్లాన్ని ఉక్కిరిబిక్కిరి చేసేసి ఇక చాలు బాబో అనిపించేలా చేయడం నిజమైన మగాడి లక్షణం అని వాడికి ఎవడో ఓ

ఇప్పుడు మీరు
ఆంధ్రభూమి
సెంటర్
స్పెషల్ కథ
రెండవ పేజీ
చదువుతున్నారు

స్నేహితుడు చెప్పాడట. (మగాళ్ళూ! మీకు జోహార్లు) అది తెలిశాక నేను వాడికి ఆ కాస్త సంతోషం కలిగించేందుకు కూడా ఇష్టపడలేదు. ఓవైపు నా ప్రాణం పోతున్నట్లనిపించినా పెదవివిప్పి వాడ్ని ప్రాధేయపడలేదు. అలాంటి సమయాల్లో వాడు మరింత రెచ్చిపోయేవాడు.

కేవలం ఇంతవరకే అయినా నేను ఎలాగో సహించేదాన్నే కానీ వాడు ఇంకా ఘనుడమ్మా! నా ఒళ్లంతా పచ్చిపుండు చేస్తోంది. చాలక మాటల్తో నా గుండెని చీల్చేవాడు. అనుమానంతో పెనుభూతంలా నా నన్ను పీక్కు తినేవాడు. ఒంటిపైని గాయాలు కాలంతోపాటు మానిపోతాయి. కానీ మనసుకు చేసిన గాయాలు అంత సులభంగా మానేవి కావు.

స్నానం చేసి శుభ్రంగా మంచిచీర కట్టుకుని పూలు పెట్టుకుంటే 'ఏమిటి? సానిముండలాగా షోకులు పోతున్నావు?' అనేవాడు.

ఎప్పుడన్నా సాయంత్రంవేళ గుమ్మం దగ్గర నిలబడితే 'ఏం నీ రంకు మొగుడికోసమా చూస్తున్నావు?' అనేవాడు.

'కాలేజీలో చదివే రోజుల్లో ఎవరికైనా లవ్ లెటర్లు రాశావా? ఎవరెవరితో సినిమాలకి, షికార్లకీ పొయ్యేదానివి? ఈరోజుల్లో కాలేజీల్లో చదివే ఆడపిల్లల గురించి నాకు తెలీదా? షోకిల్లాగా





తిరగడం, కర్మకాలి కడుపొస్తే గప్‌చుప్‌గా తీయించు కోవటం. అంత కాకపోయినా నీకు ఏదో ఒక చరిత్ర ఉండే ఉంటుందని నా అనుమానం' ఇలా హింసించే వాడు నా ఆత్మాభిమానాన్ని.

ఎప్పుడన్నా ఒకరోజు నాకు ఒంట్లో నలతగా ఉండి ఆ ఒక్క రోజుకు నన్ను ఇబ్బంది పెట్టవద్దని ప్రాధేయపడితే ఏమంటాడో తెలుసా అమ్మా?

'ఏమిటే! ఇంకెవడి పక్కలోనైనా పడుకోవటం మరిగావా? నన్ను చేరనీయడంలేదు?' అంటూ నా ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండానే నా చీరె కుచ్చిళ్లు లాగేసేవాడు.

ఇలా ఎన్ని, ఎన్ని, ఎన్నని చెప్పనమ్మా నేను భరించిన బాధలు? 'క్షమయా ధరిత్రీ' అన్నారు స్త్రీని. ఏ దుర్ముహూర్తాన నువ్వు నాకు వసుంధర అని పేరు పెట్టావో కానీ నేను ఆ భూదేవికన్నా ఎక్కువ బాధల్ని, బరువుల్ని ఓర్పుతో సహించాను. రెండేళ్లు రోజుకొక నరకాన్ని ఆ ఇంట్లో నేను చవిచూశాను.

చివరికి — సంప్రదాయం పేరుతో వాడికి బానిసలా పడివుండేకన్నా తిరగబడి వచ్చేసి నా చదువుకు తగ్గ ఉద్యోగం ఏదో చూసుకుని బతగ్గలననే ధైర్యంతో వాడ్ని ఛీకొట్టేసి వచ్చేశాను.

'కార్యేషు దాసీ, కరణేషు మంత్రీ భోజ్యేషు మాతా, శయనేషు రంభా' అని ప్రస్తుతించబడ్డ స్త్రీని దాసిగాను, రంభగాను తప్ప మరో స్థానంలో చూడలేని వాడి కుసంస్కారాన్ని నిరసించి వచ్చేశాను.

కానీ — ఇక్కడికొచ్చాక నాకు మీరు అండగా నిలవలేరనిపించింది. ఇదంతా చెప్పాక కూడా నువ్వు 'భర్త పంచనే భార్యకు జీవితం' అని నచ్చజెప్ప చూడడంతో ఇక్కడ ఉండి మిమ్మల్ని ఇబ్బంది పెట్టటం అనవసరం అనిపించింది. వీళ్లమ్మాయి మొగుడ్నొదిలేసి వచ్చి వీళ్లతోనే ఉండిపోయిందనే లోకం మాటలు మీరు పడాల్సిన కష్టం లేకుండా నేనే వెళ్లిపోతున్నాను.

కానీ అమ్మా! నువ్వూ, నాన్న నాకోసం ఏడవొద్దు. ఎందుకంటే నేను పిరికిదానిలా చావటంలేదు. బతికేందుకు పోరాడుతూ వెళ్తున్నాను. నేను సుఖంగా బతుకుతాను. ఆ విశ్వాసం నాకుంది.

**A**

**ఇప్పుడు మీరు ఆంధ్రభూమి* సెంటర్ సెన్సేషన్ కథ నాల్గవ పేజీ చదువుతున్నారు**

నా జీవితం డైరీమీద సిరాబుడ్డి ఒలికి కొన్నిపేజీలు నల్లబారి పోయాయి. కానీ మిగిలిన పేజీలింకా తెల్లగానే ఉన్నాయి. వాటిలో సప్తవర్ణాల ఇంద్రధనుస్సుల్ని చిత్రిస్తాను. ఎన్నో అందమైన కవితల్ని అల్లి వ్రాసుకుంటాను. అవును. అదంతా ఇప్పుడు నా చేతుల్లో ఉంది.

అమ్మా! నాన్నా!

నన్ను కని, పెంచి, పోషించి, చదువు చెప్పించి, మీ తాహతుకు తగినట్లు పెళ్లి చేసి నన్ను సుఖపెట్టేందుకు శ్రమించి ఎన్నో కష్టాలు భరించారు మీరు. వీటన్నిటికీ బదులుగా నేను మీకు ఏమీ ఇవ్వలేను — నా చివరి నమస్కారం తప్ప.

ఉంటాను.

'చెడిపోయిన ఆడది' అని లోకంచేత


ముద్ర వేయించుకోబోతున్న

నిప్పులాంటి మీ కూతురు

వసుంధర.

**వచ్చేవారం**

**మరో సెంటర్ సెన్సేషన్***



CHAITRA-B BLS 924 TEL